## క్లుప్తంగా

### 22న బతుకమ్మ అలంకరణ పోటీలు

**నరసరావుపేట ఈస్ట్:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవాసవి మిత్రమండలి అధ్యక్షుడు చేగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ శ్రీవాసవి, బతుకమ్మ అమ్మవారి బొమ్మల అలంకరణ పోటీలు నిర్వహించనున్నారు. ఈమేరకు పోటీల కరపత్రాలను బుధవారం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమాసు వెంకట మల్లారావు, కార్యదర్శి మిరియాల నాగప్రసాదరావు, వూరా భాస్కరరావు, చలువాది బ్రహ్మయ్య పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం

**చిలకలూరిపేట:** ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే మానవత్వమని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. పట్టణానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు కత్తి బాలయేసు ఇటీవల ప్రమాదవశాత్తు చేతివేళ్లను కోల్పోయాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ రఫాని, అలాగే తోటి పారిశుద్ధ్య కార్మికులు స్పందించారు. చైర్మన్ రఫాని రూ.5వేలు, కార్మికుల నుంచి వసూలైన మొత్తాన్ని బుధవారం బాధిత కుటుంబానికి అందించారు.

### యంత్రం కింద పడి వలస కార్మికుడి దుర్మరణం

**నాదెండ్ల:** వలస వచ్చిన కార్మికుడు పనులు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన గణపవరం గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. అనంతపురం జిల్లా మడకశిర గ్రామానికి చెందిన శ్రీకాంత్(32) గత ఏడేళ్లుగా స్థానికంగా నివాసం ఉంటూ కంపెనీల్లో కూలీగా పనిచేస్తుంటాడు. ఈ క్రమంలో గణపవరం సినిమాహాల్ రోడ్డులోని ఓ కంపెనీలో ఓ భారీ యంత్రాన్ని ఏర్పాటు చేస్తుండగా, ప్రమాదవశాత్తు యంత్రం జారి శ్రీకాంత్‌పై పడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని చిలకలూరిపేట ప్రభుత్వవైద్యశాలలోని మార్చురిలో ఉంచారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### 21న భారత్ బచావో పల్నాడు జిల్లా మహాసభలు

**నరసరావుపేట:** భారత్ బచావో పల్నాడు జిల్లా మహాసభలు ఈనెల 21వ తేదీ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక గుంటూరురోడ్డులోని కార్యాలయంలో మహాసభల కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. పట్టణంలోని రామిరెడ్డిపేటలోని ప్రైవేటు మహిళా డిగ్రీ కాలేజీలో నిర్వహించనున్న సభలకు జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకుడు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి, భారత బచావో జాతీయ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ ఎంఎస్ గోపీనాథ్, ఏపీ కమిటీ చైర్మన్ భాస్కరరావు పాల్గొంటారన్నారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ పి. పూర్ణచంద్రరావు, కె.ప్రసాద్, భారత బచావో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల ఇన్‌చార్జి కోలా నవజ్యోతి, భారత బచావో గుంటూరు జిల్లా అధ్యక్షులు బి.కోటేశ్వరరావు, పీడీఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు పాల్గొన్నారు.

### ముగిసిన శిక్షణ శిబిరం

**ఈపూరు:** మండల కేంద్రమైన ఈపూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఖోఖో శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. ఈ శిక్షణలో జూనియర్ ఖోఖో జిల్లా జట్టుకు ఎంపికైన 15 మంది, సబ్ జూనియర్ ఖోఖో జిల్లా జట్టుకు ఎంపికైన 20మంది బాలురు శిక్షణ పొందారు. ఈ నెల 13 నుంచి బుధవారం వరకు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ నాళన యలమందరావు, పాపారావు, సిరంపల్లి ఆంజనేయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. కోచ్‌లు ఎ. వీరాంజనేయులు, ఎం. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా..

- జగనన్న ఆరోగ్య సురక్ష
- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

**నరసరావుపేట రూరల్:** పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగంలో సంస్కరణలు తీసుకువస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సందర్శించి మాట్లాడారు. వైద్య రంగాన్ని పేదలకు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా సీఎం జగన్ కృషిచేస్తున్నారని తెలిపారు. గతంలో నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో 10 మంది వైద్యులు పనిచేస్తే ప్రస్తుతం 30 మంది వైద్యులు సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రతి విభాగానికి స్పెషలిస్ట్ వైద్యులు జిల్లా ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నారని వివరించారు. కోటప్పకొండ పీహెచ్‌సీలో గతంలో ఒక వైద్యుడు ఉంటే ప్రస్తుతం ముగ్గురిని నియమించినట్లు తెలిపారు. 108 రకాల మందులు ఉచితంగా అందజేస్తారని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పదముత్తం చిట్టిబాబు, ఎంపీపీ మూరబోయిన శ్రీనివాసరావు, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, సర్పంచి మేకల మురళి పాల్గొన్నారు. 532 మందికి పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలున్న 147 మందికి పరీక్షలు నిర్వహించి వంద మందికి కళ్లజోళ్లు అవసరమని సూచించారు. కోటప్పకొండ, పమిడిపాడు పీహెచ్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మమతప్రియ, డాక్టర్ సయ్యద్ ఇబ్రహీం, చిన్నపిల్లల వైద్య నిపుణులు పేరం రాజ్యలక్ష్మి, రామకిషన్ సేవలు అందించారు.


పెట్లూరివారిపాలెంలో మహిళకు వైద్యసేవలు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి


వైద్య శిబిరంలో పేర్లు నమోదు చేసుకుంటున్న గ్రామస్తులు

**జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం**

**నూజెండ్ల:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని చింతలచెరువు సచివాలయం పరిధిలో బుధవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. అవసరమైన వారికి మందులు, కళ్లజోళ్లను అందజేశారు. పౌష్టికాహార స్టాల్స్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు జడ్డా సుబ్బులురామయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్, పార్టీ మండల కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, సొసైటీ చైర్మన్ పి.పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

**వీరవట్నంలో...**

**రొంపిచర్ల:** మండలంలోని వీరవట్నంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రొంపిచర్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 384 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. 104 మందికి కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ సుబ్బారెడ్డి, పల్మోనాలజిస్ట్ డాక్టర్ శివరామకృష్ణ, స్థానిక వైద్యులు జగన్‌నరసింహారెడ్డి, డాక్టర్ రేవతిబాయి పాల్గొని పరీక్షలు నిర్వహించగా గ్రామ సర్పంచ్ కల్లం శివారెడ్డి, మానుకొండ వాసుదేవారెడ్డి, తహసీల్దార్ అంకారావు పర్యవేక్షించారు.

## రైతు సమస్యల పరిష్కారానికే జగనన్న భూరక్ష

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**నూజెండ్ల:** రాష్ట్రంలోని రైతుల సమస్యల పరిష్కారానికే వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు- భూరక్ష పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జగనన్న శాశ్వత భూహక్కు- భూరక్ష పథకంలో భాగంగా నూజెండ్ల మండలం ములకలూరు గ్రామ రైతులకు భూ రీసర్వేకు సంబంధించిన పట్టాదారులు పాస్‌పుస్తకాలు బుధవారం అందజేశారు. ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూవినుకొండ నియోజకవర్గంలో 18 వేల ఎకరాలకు పైగా అగ్రహార భూములు ఉన్నాయని, వందల ఏళ్ల నుంచి ఆ భూములపై హక్కులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించి అసెంబ్లీలో సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, రీసర్వేలో భాగంగా అగ్రహార భూముల సర్వే పూర్తికావచ్చిందని వెల్లడించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు జడ్డా సుబ్బులు రామయ్య, పార్టీ మండల కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, సొసైటీ చైర్మన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, చిన్నతరహా పరిశ్రమల డైరెక్టర్ తలారి ఆంజనేయులు, తహసీల్దార్ మధుబాబు పాల్గొన్నారు.


రైతులకు పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లా

**శావల్యాపురం:** రైతులకు రాయితీపై ఇస్తున్నశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని వేల్పూరులోని రైతుభరోసా కేంద్రంలో రాయితీపై శనగ విత్తనాలు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి ఆర్.శ్రీనివాసరావు, ఎంపీపీ ఎం.సుహాసిని అనిల్‌కుమార్, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షులు టి. సుబ్బారావు పాల్గొన్నారు.

## బాల్‌బ్యాడ్మింటన్ జిల్లా జట్టుకు శిక్షణ

**వినుకొండ(నూజెండ్ల):** స్థానిక నిర్మలా హైస్కూల్‌లో అండర్- 19 గుంటూరు జిల్లా జూనియర్ బాలికల బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు శిక్షణ శిబిరం బుధవారం ప్రారంభమైంది. వి.దివ్య, ఎం.సుదియా, ఓ.బసవ రాణి, కె.కావ్య, ఓ.స్రవంతి, ఎం. లిఖిత, ఎస్. సమీరా, ఎస్‌కే నజీమా, పి.శశి, హుస్సేన్‌బీ హాజరయ్యారు. ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు చిత్తూరు జిల్లా నగరిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటారని జట్టు కోచ్ ఆర్.రాధాకృష్ణమూర్తి తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.



## అన్ని పుస్తకాలకు నెలవు 'విశాలాంధ్ర'

పుస్తక ప్రదర్శన ప్రారంభించిన కలెక్టర్ శివశంకర్

**నరసరావుపేట:** పుస్తక ప్రియులు, సాహితీ అభిమానులకు కావాల్సిన పుస్తకాలు విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనలో ఉంటాయని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. పట్టణంలోని అరండల్‌పేట మోర్‌సెల్లార్‌లో ఏర్పాటు చేసిన విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను బుధవారం ప్రారంభించారు. అరసం రాష్ట్ర నాయకులు కొమ్మాలపాటి శరత్‌చంద్ర జ్యోతి ప్రజ్వలన చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ పుస్తక ప్రియులకు సాహితీ అభిమానులకు విశాలాంధ్ర రాయితీతో పుస్తకాలు అందజేయటం అభినందనీయమన్నారు. మంచి పుస్తకాలను పిల్లలకు పరిచయం చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, మనందరిపైన ఉందని చెప్పారు. విశాలాంధ్ర బుక్‌హౌస్ మేనేజర్ ఎం.మల్లికార్జునరావు మాట్లాడారు. విశాలాంధ్ర మాజీ జనరల్ మేనేజర్ వై. చెంచయ్య, న్యాయవాది సీజే ప్రతాప్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, పొన్నపాటి ఈశ్వర్‌రెడ్డి, జీవీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.


పుస్తక ప్రదర్శన తిలకిస్తున్న కలెక్టర్ శివశంకర్

**చంద్ర లిఫ్టు ఇరిగేషన్ కమిటీ ఏర్పాటు చేస్తాం**

**నరసరావుపేట:** పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం కోనూరు చంద్రా లిఫ్ట్ ఇరిగేషన్ కమిటీ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో అధికారులు, గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు. ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, ఆర్డీఓ రాజకుమారి, అచ్చంపేట తహసీల్దార్ పద్మావతి. ఈఓ శంకర్ పాల్గొన్నారు.

### పుస్తక పఠనాశక్తి పెంపొందించాలి

**చిలకలూరిపేట టౌన్:** మరో గ్రంథాలయం ఉద్యమం పాదయాత్ర బుధవారం ఉదయం చిలకలూరిపేట పట్టణానికి చేరింది. ఈ సందర్భంగా ఉద్యమ నిర్మాత మంచికంటి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడారు. పాదయాత్రలో సుధాకర్, క్రాంతి, డాక్టర్ పీవీ సుబ్బారావు, దార్ల బుజ్జిబాబు, తోటకూర వెంకటనారాయణ, గళ్లా సాంబశివరావు పాల్గొన్నారు.

### రేణుకాంబదేవి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు

**నాదెండ్ల:** గణపవరంలో రూ.10 లక్షలతో నిర్మించిన కెల్లంపల్లి వారి ఇలవేల్పు రేణుకాంబ, గంగాదేవి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ప్రత్తిపాడుకు చెందిన బృందావనం ఆదిత్య నరసింహాచార్యుల బృందం ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. అభిషేకాలు, శాంతి హోమాలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు.

### విద్యుదాఘాతంతో రైతు మృతి

**బొల్లాపల్లి:** విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని పేరురుపాడులో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన కొండపరెడ్డి లక్ష్మీరెడ్డి(65) పొలంలో గేదెలకు మేత కోసేందుకు వెళ్లగా పొలానికి వేసిన ఫెన్సింగ్ కు విద్యుత్ సరఫరా కావటంతో షాక్‌కు గురై మృతి చెందాడు. పొలానికి సమీపంలో ఉన్న విద్యుత్ వైర్లు తెగి కంచెపై పడటంతో విద్యుత్ సరఫరా కావటంతో షాక్‌కు గురైయినట్లు పోలీసులు భావిస్తున్నారు. లక్ష్మీరెడ్డి కుమారుడు నాగిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య సత్యవతి, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

### యువకుడి మృతదేహం లభ్యం

**బొల్లాపల్లి:** నాగార్జున సాగర్ కుడి కాల్వలో గల్లంతయిన యువకుడి మృతదేహాన్ని బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఈపూరు ఎస్ఐ మహమ్మద్ ఫిరోజ్ తెలిపిన వివరాలు.. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం సర్వాయపాలెం గ్రామానికి చెందిన ఏ ప్రవీణ్, ఈపూరు మండలం ఊడిజర్ల గ్రామంలోని బంధువుల ఇంటికి వచ్చాడు. రెండు రోజులక్రితం నాగార్జున సాగర్ కుడికాల్వలో ఈతకు దిగి గల్లంతయ్యాడు. అయితే బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఈపూరు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా యువకుని ఆచూకీ లభ్యం కాలేదు. మంగళవారం బొల్లాపల్లి మండలం మూగ చింతలపాలెం వద్ద యువకుడి మృతదేహం కొట్టుకు వచ్చినట్లు గుర్తించిన పోలీసులు మృదేహాన్ని వెలికి తీసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## సింగరచెరువును పరిశీలించిన ఎమ్మెల్యే

**వినుకొండ(నూజెండ్ల):** పట్టణానికి తాగునీరు అందించే సింగరచెరువును ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలోని ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్, జిల్లా కోఆప్షన్ మెంబరు గుండాల స్వెనోమ్, మండల పార్టీ కన్వీనర్ దండు చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకయ్య, తహసీల్దార్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

**చిలకలూరిపేట:** మంచినీటి చెరువులు నింపేందుకు అవసరమైన అన్నీ చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. పట్టణానికి తాగు నీరు సరఫరా చేసే మంచినీటి చెరువులకు సాగర్ జలాలు చేరుతున్న నేపథ్యంలో బుధవారం మున్సిపల్ అధికారులతో కలిసి చెరువులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, కమిషనర్ సీహెచ్ గోవిందరావు, డీఈఈ టి.వెంకటరమణ, ఏఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**గణపవరం చెరువు పరిశీలన**

**నాదెండ్ల:** మేజర్‌పంచాయతీ గణపవరం రక్షిత మంచినీటి చెరువును బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్, ఎస్ఎస్‌పీ అధికారులు పరిశీలించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సురేష్, ఏఈ సూర్యతేజ ఎస్ఎస్‌పీ డీఈ శ్రీనివాసరావు, ఏఈ మురళీకృష్ణ, సచివాలయ ఇంజినీర్ సంతోష్ పరిశీలించారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- కొనకంచివారిపాలెంలో

గడప గడపకు మన ప్రభుత్వం

**రొంపిచర్ల:** ప్రజల నుంచి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని కొనకంచివారిపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ కాలనీలో రూ.50లక్షలతో నిర్మించే సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో 210 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు పడాల సాంబశివారెడ్డి, ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ వెంకటరావు, సర్పంచి పి.నాసరరావు, మాజీ సర్పంచి పి.వెంకటరావు, పార్టీ మండల అధ్యక్షుడు కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ చైర్మన్ బత్తుల రామకృష్ణ పాల్గొన్నారు.


గ్రామస్తులకు సంక్షేమ క్యాలెండర్ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

### ఏఎంసీ చైర్‌పర్సన్ రాజీనామా ఉపసంహరణ

**రొంపిచర్ల:** స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ పదవికి చేసిన రాజీనామ ఉపసంహరించుకున్నట్లు బత్తుల చిన్నమ్మాయి ప్రకటించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై ఉన్న గౌరవంతో రాజీనామాను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడించారు. టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీపై చేస్తున్న విమర్శలు అవాస్తం అని పేర్కొన్నారు. వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఘర్షణలో టీడీపీ నాయకులు మంజుల ఆంజనేయులు, అతడి భార్య అంజనీ కుమారి, కుమార్తె సౌజన్యలపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నట్లు చేసిన ఆరోపణలో నిజం లేదన్నారు. వారిని వైఎస్సార్‌సీపీలోకి బలవంతంగా రమ్మని ఒత్తిడి చేస్తున్నారని పేర్కొనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పై చేసిన ఆరోపణలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తగు మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో పార్టీ నాయకుడు బత్తుల రామకృష్ణ తదితరులు ఉన్నారు.


చిన్నమ్మాయి

### అంకితభావమే విజయానికి బలమైన పునాది

**నెహ్రూనగర్:** క్రీడలపై అంకితభావమే విజయానికి బలమైన పునాది అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. నరసరావుపేట కస్తూరిబా బాలికల పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న వి.విజయ ఇటీవల మలేషియాలో జరిగిన అంతర్జాతీయ అథ్లెటిక్స్ ఓపెన్ మీట్‌లో దేశం తరపున 1500 మీటర్లు పరుగు పందెంలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఆమెను బుధవారం వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ అధ్యాపక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గనిక ఝాన్సీ, విజయమాధవి, వైఎస్సార్ సీపీ డాక్టర్స్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ వై. షేక్, ఉపాధ్యాయ నేతలు డాక్టర్ పి.ముత్యం, రాధాస్వామిరెడ్డి, విశ్వరూపాచారి, పిన్నింటి శివబాబు, ముత్యాలరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.


విజయను సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ మహిళా నేతలు

### ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అందరికీ మేలు

**ఎంపీపీ తలతోటి రాణి**

**నాదెండ్ల:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేసి మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలని ఎంపీపీ తలతోటి రాణి చెప్పారు. నాదెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం తాగునీటి అవసరాలకు సాగర్ జలాలు విడుదలయ్యాయని, అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతో చెరువులను నింపుకోవాలన్నారు. సమావేశంలో నాదెండ్ల పశువైద్యాధికారి ఏడుకొండలు పథకాలపై అవగాహన కల్పించారు. గణపవరం సొసైటీ అధ్యక్షుడు మంగు ఏడుకొండలు, వ్యవసాయ శాఖ అధికారి హరిప్రసాద్, ఎంపీడీఓ జాకీర్‌హుస్సేన్, తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు, జెడ్పీటీసీ మస్తాన్‌రావు మాట్లాడారు.